క్లుప్తంగా

మండల కమిటీ ఎన్నిక

మంగపేట: జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఎన్నిక మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షుడు పాల్తీయ రాజశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా గాదె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుడిసేవ నాగేశ్వర్‌రావు, తోలెం నర్సింహారావు, కోశాధికారిగా పూజారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్‌హుస్సేన్, ప్రచార కార్యదర్శిగా గుండారపు రమేష్‌ను ఎన్నుకున్నారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజు, జిల్లా ఈసీ మెంబర్ మేడిద సతీష్, గౌరవ సలహాదారుగా మల్లికంటి శంకర్ పాల్గొన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని పత్తిపల్లి పంచాయతీ పరిధి చింతలపల్లిలో వ్యవసాయ పనులు చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడి తంగళ్లపల్లి రాజిరెడ్డి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గ్రంథాలయ చైర్మన్ పోరికగోవింద్‌నాయక్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, చంద్రారెడ్డి, ప్రభాకర్, మాదవరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలకేంద్రానికి చెందిన ఎండీ ఉమర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ మంగళవారం పరామర్శించారు. ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు రూ.7 వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంనాయక్, పాలడుగు వెంకటకృష్ణ, సోమయ్య, శ్రీకాంత్, సర్పంచ్ లక్ష్మీజోగనాయక్, చంద్రశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత



కన్నాయిగూడెం: మండల పరిధిలోని బుట్టాయిగూడెంనకు చెందిన కావిరి మూనయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సర్పంచ్ కావిరి పద్మ కార్యకర్తలతో కలిసి పరామర్శించి ఆర్థిక సాయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు కావిరి చిన్నికృష్ణ, కార్యకర్తలు సునార్కని వెంకటయ్య, కుమ్మరి దుర్గరావు, సమ్మయ్య ,జనగం రవీందర్, నాగర్జున్, పోషయ్య, నర్సింహారావు, సత్యం, జనగం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్మానుష్యంగా రోడ్లు

కన్నాయిగూడెం: మండలంలో ఎండలు మండిపోతున్నాయి. వాడగాల్పు తీవ్రంగా వీస్తున్నాయి. ఎండల తాకిడికి ప్రజలు బయటకి వెళ్లాలంటే భయపడుతున్నారు. మంగళవారం మండలంలోని ఎండ తీవ్రతకు ప్రధాన రహదారి ప్రయాణికులు లేకుండా నిర్మానుష్యంగా మారింది. నిత్యం ప్రయాణికులతో ఉండే తుపాకులగూడెం, ఏటూరునాగారం ప్రధాన రహదారి కాళీగా కనిపించింది.

మంగపేట: పోటీలను పర్యవేక్షిస్తున్న అధికారులు



మంగపేట: బహుమతులు ఇస్తున్న అధికారులు



ఏటూరునాగారం: కబడ్డీ ఆడుతున్న క్రీడకారులు



వెంకటాపురం(కె)లో..



క్రీడల్లో గెలుపోటములు సహజం

ఎస్ఎస్ తాడ్వాయి: క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని డీఎంహెచ్ఓ, మండల స్పెషల్ ఆఫీసర్ అల్లెం అప్పయ్య అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు అట్టహాసంగా సాగుతున్నాయి. కబడ్డీ పోటీల్లో తాడ్వాయి టీం ప్రథమ బహుమతి, ద్వితీయ స్థానంలో దామెరవాయి జట్టు నిలిచింది. తాడ్వాయి జట్టుకు ప్రశంస పత్రంతో, షీల్డ్ అందజేసి ప్రోత్సాహంగా రూ.2 వేలు అందించారు. అలాగే దామెరవాయి జట్టుకు కూడా ప్రశంస పత్రంతో పాటు రూ.1500 ప్రోత్సాహకంగా డీఎంహెచ్ఓ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. క్రీడలతో స్నేహభావం కూడా పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్, వైద్యాధికారి ఆడెం చిరంజీవి, పీఈటీలు లక్ష్మీనారాయణ, సమ్మయ్య పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని కమలాపురం ఆర్ఎంసీ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం కొనసాగాయి. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు క్రీడా ప్రతిభను కనబర్చారు. క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు మండల స్పెషలాఫీసర్ తుల రవి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీఓ ఇన్‌చార్జ్ ఎంపీడీ శ్రీనివాసులు ప్రోత్సాహకంగా సర్టిఫికెట్లు, జ్ఞాపికగా మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్‌కే తాహెర్‌బాబా, ఎంపీఓ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అల్లి నరేష్, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, ఆర్ఐ కుమారస్వామి, పీడీ దేవర భాస్కర్, పీఈటీ రోకుల లక్ష్మణ్, సుజాత, సరిత, రవి, రమేష్, రామయ్య క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో సీఎం కప్ 2023 హోరాహోరిగా కొనసాగుతున్నాయి. మంగళవారం కబడ్డీ బాలుర విభాగంలో ఏటూరునాగారం, రామన్నగూడెం జట్లు తలపడగా రామన్నగూడెం జట్టు విజయం సాధించింది. వాలీబాల్ గ్లర్స్‌లో ఏటూరునాగారం, కస్తూరిబాగాంధీ జట్టులు తలపడగగా ఏటూరునాగారం జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, పీఈటీలు స్వరూప, కుమారస్వామి, జీపీ సిబ్బంది రవీందర్, వెంకన్న పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: షీల్డ్, ప్రశంసపత్రాలు అందజేస్తున్న అప్పయ్య

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని కాఫెడ్ క్రీడా మైదానంలో రెండవ రోజు మంగళవారం సీఎం కప్ ఆటల పోటీలు కొనసాగాయి. గెలుపొందిన వారికి నేడు(బుధవారం) బహుమతులను అందజేయనున్నట్లు ఎంపీడీఓ అడ్డూరి బాబు తెలిపారు. ఆటల పోటీల ముగింపు వేడుకల్లో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న దాతలు, అధికారులు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



ఏటూరునాగారంలో..

దివ్యాంగులకు చేయూతనందించాలి



షాపును ప్రారంభిస్తున్న ఎస్సై కరుణాకర్‌రావు

ములుగు రూరల్: దివ్యాంగులకు చేయూతనందించాలని పస్రా ఎస్సై కరుణాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన కోమ్మ కోమల -శ్రీనివాస్ దంపతులు ఇద్దరు దివ్యాంగులు స్నేహితుల సహాయంతో ఏర్పాటు చేసుకున్న కిరాణం షాపును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించి చేయూతనందించి మానవత్వం చాటుకున్న శ్రీనివాస్ మిత్రులు రవీందర్, మహేందర్‌రెడ్డి, సతీష్, నాగేశ్వర్‌రావు, యూసఫ్, ఇంద్రరెడ్డిలను ఎస్సై అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగం శ్రీలతచందు, ఉపసర్పంచ్ బేతి దేవేందర్‌రెడ్డి, సాంబయ్య, నెమలి బాలకృష్ణ, దినేష్, సాంబయ్య, మాధవరెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి భూపాలపల్లి ఆదేశాల మేరకు పట్టుబడిన వాహనాలకు నేడు (బుధవారం) వేలం పాటు నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఫకిరా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు వాహన ధరలో 50శాతం డిపాజిట్ చెల్లించాలన్నారు. ఉదయం 11 గంటలకు వేలం పాట ప్రారంభం అవుతుందన్నారు.

ఆరోగ్య మహిళ క్లినిక్ సందర్శన

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఉన్న ఆకులవారిఘణపురం 3 సబ్ సెంటర్‌లో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ క్లినిక్‌ను చేపట్టి మహిళలకు ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఈ క్లినిక్‌ను డీఎంహెచ్ఓ అప్పయ్య సందర్శించి మహిళలకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో రెండు సెంటర్లు మాత్రమే ఇప్పుడు పనిచేస్తున్నాయన్నారు. ఒకటి ఏటూరునాగారం గ్రామంలో, మరొకటి ఎదిరలో ఉన్నాయన్నారు. ఈ సేవలను జిల్లా వ్యాప్తంగా చేపట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ మహిళలకు సోకే వ్యాధులు ఎక్కువగా ఉంటున్నాయని, ఇక్కడ 8 రకాల పరీక్షలు చేసి మందులు ఇవ్వడంతోపాటు రెఫర్ చేయడం, శస్త్ర చికిత్సలు ఉచితంగా చేసే వరకు వారిపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. అనంతరం జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతుందని, అందుకోసమే ఈ ఆరోగ్య క్లినిక్ చేపట్టిందన్నారు. దీనివల్ల అనేక మంది మహిళలకు వేలాది రూపాయలు విలువ చేసే పరీక్షలు, స్క్రీనింగ్, మందులు ఉచితంగా లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యురాలు సుమలత, డాక్టర్ మౌనిక, సీహెచ్ఓ శారద, ఎన్‌సీడీ స్టాఫ్ నర్సు శ్రీలత, మంగపేట పీహెచ్‌సీ ఎస్ఎస్ త్రివేణి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీను, రజిత, నిర్మలపాల్గొన్నారు.



మహిళ క్లినిక్‌లో డీఎంహెచ్ఓ అప్పయ్య

అక్రమ పట్టాలను రద్దు చేయండి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మంగపేట: మండలంలో ప్రభుత్వ భూములనకు అక్రమంగా చేసిన పట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసులుకు మంగళవారం వనితిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ.. తిమ్మంపేట రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్ 232/16లోని ఆదివాసీ గిరిజనుడైన మోడెం లక్ష్మయ్యకు చెందిన 31 గుంటల భూమిని 1/70, ఎల్‌టీఆర్ చట్టం అమలులో ఉండగా రెవెన్యూ అధికారులు గిరిజనేతరులకు ఎలా పట్టా చేశారని ఆరోపించారు. అదే విధంగా అధికారులు ప్రభుత్వ భూములకు సైతం పట్టా చేశారని వెంటనే అక్రమంగా చేసిన పట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షురాలు ఈసం సరిత, టింగ బుచ్చయ్య, వెంకటాపురం మండల అధ్యక్షుడు తుర్స కృష్ణబాబు, ప్రధాన కార్యదర్శి కంతి నేత్రానందుకుమార్, ఏటూరునాగారం ఏఎంఎస్‌పీ మండల కార్యదర్శి పూనెం నిర్మల తదితరులు ఉన్నారు.

ఏజెన్సీలో నాణ్యతలేని నిర్మాణాలు

ఏటూరునాగారం: ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో నిర్మించిన అంగన్‌వాడీ భవనాలు, సీసీ రోడ్లు నాణ్యతగా లేవని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ జాడి రామరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రొయ్యూర్ గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. సీసీ రోడ్లు, భవనాలు నిర్మిస్తున్నారు గానీ దానికి సైన నీటితో క్యూరింగ్ చేయడం లేదన్నారు. సంబంధిత అధికారులు బిల్లులు చేసే ముందు ఒక్కటికి రెండు సార్లు పరీక్షించి చేయలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టర్లుగా మారి ఇష్టానురాజ్యంగా పనులు చేస్తారన్నారు. దీనివల్ల ప్రజల సొమ్ము రోడ్ల పాలు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల సాగర్, సోదరి బానయ్య, జనగాం దుర్గారావు, శంకరయ్య, సమ్మయ్య, కుమ్మరి సత్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

డెంగీపై అవగాహన అవసరం

వాజేడు: డెంగీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని వాజేడు వైద్యాధికారి మధుకర్ అన్నారు. జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డెంగీ జ్వరం రాకుండా ప్రతీ ఒక్కరు ప్రత్యేక శ్రద్ధను చుపించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. దోమ తెరలను విధిగా వాడాలని సూచించారు. ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, కోటిరెడ్డి, శేఖర్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

మంగపేట: మండలంలోని మంగపేట, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి అల్లి నరేష్, కారం నిఖిల్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలతో కలిసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు డెంగీ జ్వరానికి గురికాకుండా ఉండేందుకు తీసుకోవాలిస్సన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఖాదర్, అబ్బాస్, హెచ్‌వి గంగమ్మ, ఏఎన్ఎం అరుణ, సోమలక్ష్మి, సీతారావమ్మ, జయ, సునిత, హెచ్‌ఏ రవితేజ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: డెంగీ వ్యాధిని తరిమికొట్టడానికి ప్రతీ ఒక్కరూ కలిసిరావాలని వైద్యులు అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో డెంగీ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందన ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ గంగాధర్, వైద్యులు, ఏఎన్ఎంలు ,ఆశవర్కర్లు పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది



వాజేడులో..



కన్నాయిగూడెంలో..

20న సర్వసభ్య సమావేశం

ములుగు: జిల్లాకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 20న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఇక్బాల్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి సమావేశం ప్రారంభమవతుందని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు.

సన్మానం



మహ్మద్ ఖాజాను సన్మానిస్తున్న మహిళలు

మహాముత్తారం: మండలంలోని పెగడపల్లి గ్రామంలో చెడిపోయిన చేతిపంపునకు మంగళవారం రూ.35వేలతో ఖర్చుతో మరమ్మతులు చేపట్టి మంచినీటి సౌకర్యం కల్పించిన భారత సమాజ్ డెవలప్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఖాజాను మహిళలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ సమస్య తెల్సుకొని ఇబ్బందులు పడకుండా బోరుబావికి మరమ్మతు చేపట్టిన మహ్మద్ ఖాజాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బోడ గణేష్, మహిళలు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుల్లో అధిక ధరలు!

పట్టించుకోని అధికారులు

ఎస్ఎస్ తాడ్వాయి: బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. బ్రాంది షాపుల్లో ఎంఆర్‌పీకే మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపుల్లో మాత్రం క్వాటర్, బీర్లపై అదనంగా రూ.20 వసూలు చేస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవరిస్తున్నారు. రాత్రింబవళ్లు తేడా లేకుండా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు మద్యం ప్రియులు ఫిర్యాదు చేసిన బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జనసంచారం ఎక్కువగా ఉన్న జాతీయ రహదారికి పక్కనే బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు నిర్వహించడంతో ప్రధానంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బెల్ట్‌షాపుల్లో అధిక ధరలను నియంత్రించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

కిరాణాలు, కూల్‌డ్రింక్ షాపులే 'బెల్ట్'లు..

మండలంలో పలు గ్రామాల్లో కిరాణాలు, కూల్‌డ్రింక్ షాపుల యజమానులు షాపులను బెల్ట్‌షాపులుగా మార్చి మద్యం విక్రయాలు చేపడుతున్నారు. ఉదయం, రాత్రి అని తేడా లేకుండా మద్యం విక్రయాలు చేపడుతుండటంతో మహిళలు, గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. బ్రాంది షాపులు కూడా సాయంత్రం 6, 7 గంటల వరకే మూసేయడంతో మద్యం ప్రియులు బెల్ట్ షాపులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా బెల్ట్‌షాపుల నిర్వాహకులు ఇష్టారీతిన అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపుల్లో అధిక ధరలతో పాటు లూజ్ మద్యం పోసే విషయంలో కల్తీకి కూడా పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్‌షాపుల్లో అధిక ధరల విషయమై ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్‌ను 'సాక్షి' వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని, బెల్ట్‌షాపుల దాడులు నిర్వహించి అధి క ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై తిరుపతిరావు మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వీరభద్రవరం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుడుంబా విక్రయాలు సాగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సుమారు నాలుగు వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయటంతోపాటు 300 కిలోల బెల్లం, 30 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న బెల్లం పటికను ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై వెల్లడించారు.

పనులు పకడ్బందీగా చేపట్టాలి

కాటారం: గ్రామ పంచాయతీల్లో ఈ నెల 17 నుంచి 23 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, ఇతర కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీఓ శంకర్ నాయక్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల పాటు గ్రామ పంచాయతీల్లో రోడ్లను శుభ్రపర్చుట, గుంతలను పూడ్చివేయుట, మురుగునీటి కాల్వల నిర్వహణ, ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, మార్కెట్‌లను శుభ్రపర్చాలని సూచించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వలు ఉండకుండ చర్యలు తీసుకోవడంతో పాటు దోమల పెరుగుదల నివారణ చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి రోజు గ్రామాల్లో ఫాగింగ్ చేయించడంతో పాటు నిరూపయోగంగా మారిన బావులు, బోర్‌వెల్స్ పూడ్చివేయాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహణ, గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు నిర్మించుకొని ఉపయోగించుకునేలా అవగాహన చేపట్టాలని అన్నారు.



కాటారం: మాట్లాడుతున్న సంజీవరావు

పలిమెల: ఈనెల 17 నుంచి 23 వరకు గ్రామాల్లో నిర్వహించనున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌పై మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లతో ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గ్రామాల్లో పిచ్చి మొక్కల తొలగింపు, ప్లాస్టిక్ నిషేధం, సైడ్ కాల్వల క్లీనింగ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఓ సునీత, ఈసీ శ్రీకాంత్ పాల్గొన్నారు.



పలిమెల: మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై షాఖాన్

చిట్యాల: మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఎస్సై ఎండీ.షాఖాన్ అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలపూర్ గ్రామ శివారులో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.